WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-2-2025



# లంబాడీ అంటేనే కాంగ్రెస్

- నా గెలుపులో కీలక పాత్ర బంజారులదే
- లంబాడీలను, నాయకులను కాంగ్రెస్ హక్కున చేర్చుకుంటుంది
- సేవాలాల్ అందరికి అదర్శనీయుడు...
- సేవలాల్ జయంతిని ప్రభుత్వం చేయడం ఆ జాతికి గర్వకారణం..
- కూసుమంచిలో ఘనంగా సేవలాల్ జయంతి
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

06

కూసుమంచి, మహా



# కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఎంపీ రవిచంద్ర హరితహారం

- తెలంగాణ మహానాయకుడి సేవలను కీర్తించిన ఎంపీ
- మళ్లీ సీఎం గా కేసీఆర్ రావాలని ఆకాంక్ష

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సంకల్పశక్తిగా నిలిచిన బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ఆయన సేవలను ఘనంగా స్మరించుకుం టున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త వద్దిరాజు రవిచంద్ర మూడు మొక్కలను నాటుతూ హరితహారం కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.



# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటాలి

- సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి
- మహిళా మార్ట్ కు రెండు రోజుల్లో నిధులు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

03

# ఖమ్మం అడవుల్లో ప్రకృతి నడక

## తెలంగాణలో కొత్త ప్రకృతి గమ్యం

- కనకగిరి అడవుల్లో అరుదైన జీవవైవిధ్యం ఆవిష్కరణ
- తెలంగాణలో తొలి బ్లూ-ఇయర్డ్ కింగ్‌ఫిషర్ రికార్డ్
- విభిన్న జంతుజాలం, పక్షిజాలం వెలుగులోకి
- పర్యావరణ ప్రేమికులకు పండుగ

అడవికి స్వరముంటుందా? ప్రకృతి తనలో ఉన్న అద్భుతాలను బయటపెట్టే క్షణం ఎప్పుడు వస్తుందో తెలుసా? మానవ కన్నులు అన్వేషించని లోతుల్లో, చెట్ల నడుమ, నదుల ఒడిలో, ఒక అసంగత శాంతి దాగి ఉంటుంది. ఆ మౌనాన్ని భేదిస్తూ, నీలిమయంగా మెరిసే రెక్కలతో, కన్నుల పండుగలా అభివృద్ధి చెందిన కనకగిరి అడవిలో ఓ అద్భుతం వెలుగు చూసింది. తెలంగాణ అటవీ చరిత్రలో ఎన్నడూ లేనిదిబ్లూ-ఇయర్డ్ కింగ్‌ఫిషర్ తొలి సారిగా కనపడింది!



**తెలంగాణలో తొలి బ్లూ-ఇయర్డ్ కింగ్‌ఫిషర్ రికార్డ్**

ఈ నేచర్ వాక్‌లో అత్యంత ముఖ్యమైన విశేషం బ్లూ-ఇయర్డ్ కింగ్‌ఫిషర్ పక్షి కనుగొనడం. సాధారణంగా తేమగల ఉష్ణమండల అటవీ ప్రాంతాల్లో మాత్రమే కనిపించే ఈ అరుదైన పక్షి, ఇప్పుడు కనకగిరి అడవుల్లో ప్రత్యక్షంగా కనిపించడంతో, తెలంగాణ జీవసంపదలో మరో అద్భుతం నమోదైంది. ఈ పక్షి ముదురు నీలి రంగుతో, పొడవాటి తోడుగుతో ఆకట్టుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఇది ఎక్కడా రికార్డ్ కాలేదు. ఈ కనుగొల్పు, రాష్ట్రంలోని అటవీ సంపదను మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతోంది.

మహా పత్రిక
ANN తెలుగు



# కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఎంపీ రవిచంద్ర హరితహారం

## తెలంగాణ మహానాయకుడి సేవలను కీర్తించిన ఎంపీ

**ఖమ్మం -మహా:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సంకల్పశక్తిగా నిలిచిన బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ఆయన సేవలను ఘనంగా స్మరించుకుంటున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త వద్దిరాజు రవిచంద్ర మూడు మొక్కలను నాటుతూ హరితహారం కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. సోమవారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని లోటస్ పాండ్ పార్కులో మొక్కలు నాటిన ఎంపీ రవిచంద్ర, కేసీఆర్ సేవలను కొనియాడుతూ, "తెలంగాణ రాష్ట్రం ఆయన కల, దాన్ని సాకారం చేసి ప్రజలకు స్వాభిమానాన్ని అందించిన మహానేత" అని అన్నారు. గోదావరి-కృష్ణా అనుసంధానం ద్వారా సాగునీటిని విస్తరించి, వ్యవసాయ రంగాన్ని విప్లవాత్మకంగా మార్చిన ఘనత ఆయనదే అని వివరించారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ధాన్యోత్పత్తి 30 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగిందని గుర్తుచేశారు. తెలంగాణను పచ్చదనంతో ముంచెత్తేందుకు హరితహారం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300 కోట్ల మొక్కలు నాటేలా చేసిన కేసీఆర్ దార్శనికత దేశానికి ఆదర్శమని ఎంపీ ప్రశంసించారు. "తెలంగాణ అభివృద్ధిని చూసి దేశం ఆశ్చర్యపోతున్నది. కేసీఆర్ గారు మళ్లీ సీఎం కావాలి. ఆయన లాంటి నాయకులు పదే పదే రావాలి" అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్", "హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు", "జై బీఆర్ఎస్ - జై తెలంగాణ" అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్, యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్, బొమ్మరాతి వేణు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటాలి



**ఖమ్మం, మహా:** మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**మధిర మండల పరిధిలోని ఖాజీపురం సమీపంలో చేపట్టిన నాగపూర్-అమరావతి నేషనల్ హైవే నిర్మాణ పనులు తీవ్ర ప్రతిఘటనకు గురయ్యాయి. మాటూరు రెవెన్యూ పరిధిలోని 70 మంది రైతులకు చెందిన భూములు హైవే నిర్మాణానికి వినియోగించుకోనున్నప్పటికీ, వారికి తగిన నష్టపరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములను కోల్పోతే, తమ భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.**

మధిర రూరల్ , మహా

# నష్టపరిహారం లేకుండా భూమిని తీసుకోవడం అన్యాయం



## నాగపూర్-అమరావతి హైవే పనులను అడ్డుకున్న రైతులు

హైవే నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు, నష్టపరిహారం చెల్లించేవరకు పనులను కొనసాగించనివ్వబోమని స్పష్టం చేశారు. తమ భూమిని కోల్పోతే, జీవనోపాధి కూడా కోల్పోతామనే భయంతో రైతులు ఆందోళనకు దిగారు. "భూమి లేకపోతే మేం ఏమైపోతాం? మాకు సరైన నష్టపరిహారం అందించకుండా మా పొలాలను తీసుకుంటే, మేమెలా బ్రతుకుతాం?" అని బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆందోళన నేపథ్యంలో, హైవే ప్రాజెక్ట్‌కు సంబంధిత అధికారులు స్పందించారు. ఘటనాస్థలికి చేరుకున్న వారు, రైతులతో చర్చలు నిర్వహించి సమస్యను అర్థం చేసుకున్నారు. ప్రభుత్వం అనుసరించాల్సిన విధానాలపై సమీక్ష జరిపి, పరిష్కార మార్గాన్ని కనుగొంటామని హామీ ఇచ్చారు.

## జీవనోపాధి కల్పించాలి

సరైన నష్టపరిహారం అందించకపోతే, హైవే పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తేల్చిచెప్పారు. భూములను కోల్పోయిన రైతుల కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలను కల్పించాలి. నష్టపరిహారం మంజూరైన తర్వాతే పనులు ప్రారంభించాలనే రైతుల ప్రధాన డిమాండ్‌పై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఈ పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా భూముల స్వాధీనంపై

FOLLOW: @ANNTELUGU
18-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం అడవుల్లో ప్రకృతి నడక



## తెలంగాణలో కొత్త ప్రకృతి గమ్యం

**ఖమ్మం-మహా:** అడవికి స్వరముంటుందా? ప్రకృతి తనలో ఉన్న అద్భుతాలను బయటపెట్టే క్షణం ఎప్పుడు వస్తుందో తెలుసా? మానవ కన్నులు అన్వేషించని లోతుల్లో, చెట్ల నడుమ, నదుల ఒడిలో, ఒక అసంగత శాంతి దాగి ఉంటుంది. ఆ మౌనాన్ని భేదిస్తూ, నీలిమయంగా మెరిసే రెక్కలతో, కన్నుల పండుగలా అభివృద్ధి చెందిన కనకగిరి అడవిలో ఓ అద్భుతం వెలుగు చూసింది. తెలంగాణ అటవీ చరిత్రలో ఎన్నడూ లేనిదిబ్లూ-ఇయర్డ్ కింగ్‌ఫిషర్ తొలి సారిగా కనపడింది! పక్షుల కిలకిలా స్వరాలు, గాలిలో తేలియాడే ఆకుల చప్పుళ్లు, అడవి బాటసారుల మదిలో నిలిచిపోయే వన్యప్రాణుల మర్మజ్ఞానాన్ని ఒడిసిపట్టే అద్భుత అనుభూతి ఇది. తెలంగాణ వన్యప్రాణాల గణనలో ఇది ఒక చారిత్రక ఘట్టం. కనకగిరి అడవుల్లో 12 గంటలపాటు సాగిన ఈ నేచర్ వాక్ భూమాత ఒడిలో దాగిన ప్రకృతి రహస్యాలను వెలికి తీసింది. అడవి, తన లోతుల్లో ఎన్నో కథలను దాచుకుంది. అటవీ సంరక్షణలో నూతన దిశను నిర్ధేశించే ఈ అన్వేషణ, మనకు ప్రకృతి పరిరక్షణ పట్ల మరింత గంభీరమైన అవగాహన కలిగించే అరుదైన క్షణం.



### కనకగిరి అడవుల్లో 12 గంటల నేచర్ వాక్

కనకగిరి ( సత్తుపల్లి )రిజర్వ్ ఫారెస్ట్‌లో జరిగిన ఈ నేచర్ వాక్‌లో 12 మంది ప్రకృతి పరిశోధకులు, పక్షి వీక్షకులు పాల్గొన్నారు. మొత్తం 4 కిలోమీటర్ల దూరం అన్వేషించిన ఈ బృందం 65 రకాల పక్షులు, 5 రకాల క్షీరదాలు, 5 రకాల చేపలు గుర్తించి డాక్యుమెంట్ చేసింది. అడవి గుండా సాగిన ఈ అద్భుత ప్రయాణం కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌లోని జీవవైవిధ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది.

### అరుదైన పక్షులు, వన్యప్రాణుల జీవసంపద

బ్లూ-ఇయర్డ్ కింగ్‌ఫిషర్‌తో పాటు, ఈ నేచర్ వాక్‌లో బ్లాక్-వింగ్డ్ ష్రైక్, రూఫస్ వడ్రంగిపిట్ట, వైట్-రంప్డ్ మునియా, బ్లూ-థ్రోటెడ్ బ్లూ ఫ్లైక్యాచర్, బ్లాక్-రంప్డ్ షామా వంటి అరుదైన పక్షుల జాతులు కూడా గుర్తించబడ్డాయి. ఈ పక్షులు సాధారణంగా దట్టమైన అడవుల్లో మాత్రమే కనిపిస్తాయి. వీటితో పాటు, మలబార్ జెయింట్ స్క్విరెల్ కనకగిరి అడవుల్లో సంచరిస్తున్నట్లు ధృవీకరించబడింది. తెలంగాణ అడవుల్లో ఈ అరుదైన క్షీరదం కనిపించడం అటవీ సమతుల్యతకు నిదర్శనంగా నిలుస్తుంది.

### పర్యావరణ పరిరక్షణకు నూతన ఆవిష్కరణలు

ఈ ప్రకృతి నడక ద్వారా కనకగిరి అడవుల పరిరక్షణపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో అంతరించిపోతున్న వన్యప్రాణులకు ఈ అడవులు సురక్షిత ఆశ్రయంగా మారే అవకాశముంది. ఇలాంటి ప్రాంతాల్లో సిస్టమేటిక్ కన్సర్వేషన్ ప్రోగ్రాములు, పర్యావరణ పరిశోధనలు మరింత పెరగాలి. కనకగిరి అడవులు భవిష్యత్తులో పక్షి వీక్షకులకు, ప్రకృతి ప్రేమికులకు ప్రధాన గమ్యస్థానంగా మారే అవకాశం ఉంది.

### కనకగిరి అడవులు - భవిష్యత్ ప్రకృతి స్వర్గధామం

ఈ నేచర్ వాక్ ద్వారా కనకగిరి అడవుల్లో అద్భుతమైన జీవవైవిధ్యం వెలుగులోకి రావడంతో, ఈ ప్రాంతం భవిష్యత్తులో పర్యావరణ ప్రేమికులకు, పర్యాటకులకు ముఖ్యమైన గమ్యస్థానంగా మారే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అడవులను మరింతగా పరిరక్షించేందుకు ఇలాంటి నేచర్ వాక్‌లు ప్రోత్సహించాలి.

ఈ అపురూపమైన అటవీ ప్రాంతాన్ని కాపాడి, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత. కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌ను పర్యావరణ భద్రతతో కూడిన స్థలంగా మార్చేందుకు మరిన్ని పరిశోధనలు, పరిరక్షణ చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**ఖమ్మం,మహా:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం చేయలేకపోతున్నాం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లోని ఐరన్, కెమికల్ ఫ్యాక్టరీల వలన వ్యవసాయం చేయలేక పోతున్నాయని గ్రామానికి చెందిన బాధిత రైతులు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం ఖమ్మం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ఫ్యాక్టరీ పై ఫిర్యాదు చేశారు. ఫ్యాక్టరీ వలన రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. పంటలకు దుమ్ము తో పాటు పొగ వలన మూగజీవాలు, రైతులు అనారోగ్యం పాలవుతున్నామని వాపోయారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బాధిత రైతులు తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరరావు, "బాధిత రైతులు లక్ష్మినారాయణ, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు ఫ్రూనింగ్ పనులను చేపట్టాలి



**మహా భద్రాచలం:** తునికాకు టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, తునికాకు ఫ్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎఫ్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎఫ్డిఓ సుజాతకు వినతిపత్రం అందించారు . ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్యలు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు, ఇతర పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా వేసవి పంటగా ఉపాధి కల్పిస్తోందని అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికే తునికాకు టెండర్లు పూర్తిచేసి ఫ్రూనింగ్ పనులు ప్రారంభించాల్సి ఉండగా నేటికీ టెండర్లు కూడా పిలవకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, గిరిన సంఘం బాధ్యులు రామ్మూర్తి పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**మహా భద్రాచలం:** పోడు భూములు సర్వే చేసి పట్టాలు ఇవ్వడం మరిచారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి అన్నారు. దుమ్ముగూడెం మండలం పెదనల్లపల్లి గౌరారం,సంగం గ్రామాలకు చెందిన గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకి సర్వే చేసి నేటికీ పట్టాలు ఇవ్వలేదని తక్షణమే పట్టాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పోడు పట్టాలు ఇస్తామని హడావిడిగా సర్వే చేసి పట్టాలు ఇవ్వడం మరిచారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పట్టాలు ఇవ్వడంలో జాప్యం చేస్తుందని విమర్శించారు. తక్షణమే అధికారులు సర్వే చేసిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మర్మం చంద్రయ్య, రామ్మూర్తి సీతమ్మ, ఆదెమ్మ, లక్ష్మి నర్సు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ ఏఈ నవదంపతులను ఆశీర్వాదించిన నాయకులు



**కూసుమంచి, ఫిబ్రవరి 17, మహా:** కూసుమంచి మండలం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గా పనిచేస్తున్న రైయిన్ హార్డ్ బొంకే-ప్రణతి వివాహ మహొత్సవానికి కూసుమంచి మండలం కాంగ్రెస్ నాయకులు హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. కొత్తగూడెం పట్టణంలోని ఓ పంక్షన్ హాల్లో వివాహం జరగ్గా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవదంపతులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య,పోటు లెనిన్, చిలకబత్తిని రామారావు, మంకెన రామకృష్ణ, మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 17, మహా:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణ సర్వేలో మున్నూరు కాపులను తక్కువ చూపడాన్ని నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ పిలుపుమేరకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అశ్వారావుపేట తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ రావు, కార్యదర్శి కట్ట శ్రీను, మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, బండారు శ్రీనివాసరావు, పాశం రామారావు, కట్టా సుబ్బారావు, కొల్లు రమేష్ నాయుడు, ఉపేంద్ర, అయ్యప్ప, చిన్నంశెట్టి సుబ్బారావు, బండి సురేష్, సత్తిబాబు, కర్నాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ముట్టడిని జయప్రదం చేయండి



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 17, మహా:** మిర్చి ధర తగ్గించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మిర్చి ధర తగ్గింపును నిరసిస్తూ మంగళవారం జరిగే మిర్చి మార్కెట్ ముట్టడి, ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం సోమవారం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ జెండాపాటలోనే కుదింపు జరుగుతుందని, ఆ తర్వాత మరో రెండు, మూడు వేల రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. పెట్టుబడి ఆధారంగా వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను నిర్ణయించాలని సుదీర్ఘ కాలంగా జరుగుతున్న ఆందోళనను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి క్వింటా రూ. 25వేలు తగ్గకుండా కొనుగోలు చేయాలని, మిర్చి కొనుగోలుకు నాఫెడ్ను రంగంలోకి దించాలని గోవిందరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్నవెంకటరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

## తోక్కిసలాట జరగడం బాధాకరం

**బోనకల్,ఫిబ్రవరి17,మహా:** న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ ప్లాట్ ప్లారంపై జరిగిన తోక్కిసలాటలో 18 మంది మృతి చెందడం బాధాకరమైన విషయం,ఇది ముమ్మాటికీ మానవ తప్పిదం వలన జరిగిన దుర్గటన అని కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రి చేతకాని తనానికి అసమర్థతకు నిదర్శనం అని ఈ సంఘటనకు నైతిక భాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి రాజీనామా చెయ్యాలని దళిత మేధావుల ఫోరం జిల్లా బాద్యులు యంగల అమరయ్య అన్నారు.

## సుబాబుల్ ధర తగ్గింపుపై చర్యలు తీసుకోండి

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 17, మహా:** సుబాబుల్, జామాయిల్ ధరను తగ్గించి రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ధర తగ్గింపుపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల నేతలు కోరారు. సోమవారం ఈ మేరకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్కు వినతి పత్రం సమర్పించారు. సుబాబుల్, జామాయిల్ కోనుగోలు చేస్తున్న మూడు కంపెనీలు సిండికేట్గా మారి ధర తగ్గిస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇష్టానుసారంగా ధర నిర్ణయించడంతో ఒక్కో రీతిలో కొనుగోలు చేస్తున్నారని ఇటీవల మూడు నుంచి 11 వందల రూపాయల వరకు టన్నుకు ధర తగ్గించారని తెలిపారు.




### డిజిటలైజేషన్ పై గణనీయమైన పురోగతి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, "గిడ్డంగుల వ్యవస్థలో డిజిటలైజేషన్ ద్వారా గిడ్డంగుల ఖాళీ సామర్థ్యం గుర్తించడం, కేటాయింపు ప్రక్రియలను సమర్థంగా నిర్వహించడం, రిజర్వేషన్లు, గేట్ ఇన్-గేట్ అవుట్ రశీదులు ఇవ్వడం, ఇన్వాయిస్ లను ఆలస్యం లేకుండా విడుదల చేయడం వంటి కార్యకలాపాలు ఇప్పుడు మరింత సులభతరం అయ్యాయి." ఈ డిజిటలైజేషన్ వల్ల గిడ్డంగుల పనితీరు పెరిగింది మరియు అందరికీ తక్షణమే సేవలు అందించబడుతున్నాయి. గిడ్డంగుల నిర్వహణ వ్యవస్థలో డిజిటలైజేషన్ అమలు కారణంగా ప్రస్తుత వ్యవస్థలు మరింత వేగవంతమైనవి, సమర్థవంతమైనవి అయ్యాయి. ఇది సమయాన్ని ఆదా చేస్తూ, అధికారులకు, రైతులకు, మరియు వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

# రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్‌కు స్కూటీక్ సిల్వర్ అవార్డు

- సమర్థవంతమైన డిజిటలైజేషన్ ద్వారా వేగవంతమైన సేవలు
- భవిష్యత్తులో గిడ్డంగుల వ్యవస్థలో మరిన్ని టెక్నాలజీ మార్పులు
- ప్రతిష్టాత్మక అవార్డుపై మంత్రి తుమ్మల అభినందనలు

**హైదరాబాద్ , ఫిబ్రవరి 17, మహా:** 2024 ఏస్ కె ఓ టీ సి హెచ్ అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్, ఫిబ్రవరి 15, 2025న న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మక ఏస్ కె ఓ టీ సి హెచ్ సిల్వర్ అవార్డు సాధించింది. ఈ అవార్డు రాష్ట్ర గిడ్డంగుల వ్యవస్థలో డిజిటలైజేషన్ ప్రగతి, సేవల వేగవంతత, మరియు సమర్థతపై మన్నించబడిన విజయాన్ని గుర్తిస్తుంది. ఈ సందర్భంగా గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు ,ఎండీ శ్రీమతి కోవ లక్ష్మీ ని అభినందించారు. 2024 ఏస్ కె ఓ టీ సి హెచ్ అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్, 15 ఫిబ్రవరి 2025న న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మక ఏస్ కె ఓ టీ సి హెచ్ సిల్వర్ అవార్డును పొందింది. ఈ అవార్డు గిడ్డంగుల నిర్వహణలో జరిగిన డిజిటలైజేషన్ ప్రతిష్టాన్నిఏ వ్యక్తీకరించింది. రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు ఎండీ శ్రీమతి కోవ లక్ష్మీ ఈ విజయానికి గాను అభినందనలు అందుకున్నారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ మరింత ఆధునిక టెక్నాలజీ పరిష్కారాలను అమలు చేసి, మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇటువంటి టెక్నాలజీ మార్పులు క్రమేపీ సంస్థ పనితీరు మరింత పెంచే అవకాశం కల్పించనున్నాయి.

## న్యాయం చేయండి



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 17 , మహా:** పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాపటపల్లి గ్రామానికి చెందిన కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొదుమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సొంత గ్రామం పాపటపల్లి అయిన్నప్పటికీ హైదరాబాద్ లో జీవిస్తున్నానన్నారు. పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల మా భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేశారని ఆరోపించారు. అధికారులు ఫెన్సింగ్ ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్ లో 60 ఏండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికి మా చేను ఫెన్సింగ్ ను ధ్వసం చేసి తద్వారా రవాణా చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణచేసి న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## స్వార్ధ ప్రయోజనాల కోసం కొత్త యాదవ సంఘాలు

**కారేపల్లి, మహా:** దేశవ్యాప్తంగా అఖిల భారత యాదవ మహాసభ విస్తరించి ఉత్తర భారతదేశంలో ప్రభంజనం సృష్టిస్తుందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎందరో ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు యాదవుల కీర్తిని చాటారన్నారు. కొందరు తమ స్వార్ధం కోసం యాదవుల ఐక్యతను దెబ్బతీయటానికి కొత్త సంఘాల పేరు తిరుగుతున్నారని విమర్శించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళ చేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉసిరికాయలపల్లికి చెందిన రెడ్డిబోయిన తిరుపతిరావు - మల్లిక ల కుమార్తె శ్రీహారిక-సతీష్ యాదవ్ ల వివాహ వేడుకకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో న జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, డేగల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మారబోయిన రాముయాదవ్, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి లింగమల్లు, మద్దెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
18-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# తెలంగాణ జాతిపిత

## కేసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



# లంబాడీ అంటేనే కాంగ్రెస్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నా గెలుపులో కీలక పాత్ర బంజారులదే**

**లంబాడీలను, నాయకులను కాంగ్రెస్ హక్కున చేర్చుకుంటుంది**

**సేవాలాల్ అందరికి అదర్శనీయుడు**

**సేవలాల్ జయంతిని ప్రభుత్వం చేయడం ఆ జాతికి గర్వకారణం..**

**కూసుమంచిలో ఘనంగా సేవలాల్ జయంతి వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి**









లంబాడీ అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే లంబాడీ అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని బంజారా భవన్ స్థలంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించింది అన్నారు. బంజారాలను ఎస్టీలో చేర్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ దేనని, లంబాడీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు భారీ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సేవాలాల్ ను బంజారాల ఆరాధ్య దైవంగా పిలుస్తారు. అతన్ని హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శంగా ఎన్నో సేవాకార్యక్రమాలు చేయడంలో దేవుడయ్యాడని తెలిపారు.

కూసుమంచి, మహా

సేవాలాల్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని, బ్రిటిష్ పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించి ఆదివాసీ హక్కుల పరిరక్షణ, సమాజ మార్గదర్శకత్వంలో కీలక పాత్ర పోషించారని, ఆయన చూపిన మార్గం ఆదివాసీ ఉద్యమాలకు, సామాజిక సమానత్వ పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని, గోండు తెగకు చెందిన మహానుభావుడిగా, సమాజ సేవకుడిగా, ఆదివాసీ హక్కుల పరిరక్షకుడిగా గుర్తింపు పొందారు. గోండు తెగ ప్రజలను ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు ఉద్యమించారు. అప్పటి ఆధిపత్య వ్యవస్థల పై పోరాడి, ఆదివాసీలను వారి హక్కుల గురించి చైతన్యం కలిగించారు. ఆయన ఆదివాసీ తెగల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ నూతన మార్గదర్శనం ఇచ్చారు.

### ఘనంగా సేవలాల్ వేడుకలు

కూసుమంచి మండల కేంద్రంలోని సేవాలాల్ భవన నిర్మాణ ప్రాంగణంలో పాలేరు నియోజకవర్గ స్థాయి సేవాలాల్ జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. లంబాడీలాందరు తమ కుల ఆచారం వస్త్రాలను ధరించి. వేడుకలో పాల్గొన్నారు. బంజారా సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సేవలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. మహిళలు కోలాటమాడంగా పురుషులు బంజారా డ్యాన్సులతో అలరించారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

### మంత్రి పొంగులేటికి ఘనస్వాగతం

కూసుమంచి మండల కేంద్రంలో జరిగే సేవలాల్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాలేరు నియోజకవర్గ బంజార నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు లంబాడి వస్త్రాలను ధరించారు. అనంతరం ర్యాలీగా సేవాలాల్ భవన్ వద్దకు వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన బోగాబండారం వేడుకలో పాల్గొన్నారు. సేవాలాల్ కు బోగాబండారం వేసి నమస్కరించారు. అనంతరం సభా వేదికపై బంజారా నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్, బోడా మంగిలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజారా సంఘం నాయకులు హాజరైయ్యారు.

# ఆశ్రమ వసతి గృహ పనుల సమీక్ష

## విద్యా, సౌకర్య అంశాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలన

**కొత్తగూడెం, ఫిబ్రవరి 17, మహా:** భద్రత , విద్యార్థుల సౌకర్యాలు సమగ్రంగా అందించడానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచలోని ఆశ్రమ వసతి గృహం పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్ సరఫరా విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనేక కీలక అంశాలపై తన దృష్టిని పెట్టిన కలెక్టర్, కార్యాచరణకు సరైన దిశను చూపించారు.



### విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు

వసతి గృహంలో విద్యార్థులకు బట్టలు ఆరబెట్టేందుకు ఏర్పాటు చేసిన పైప్ ఫిట్టింగ్ మరియు తాడు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయని ఆయన భావించారు. ఆయన, జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా ఈ విధమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆశ్రమ వసతి గృహంలో పైప్ లైన్ పనులను పరిశీలించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. నీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు ఈ పనులను అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఈ చర్యలు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డి. డి. ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ప్రధానోపాధ్యాయుడు బద్దు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వారు కలసి విద్యార్థులకు ఉత్తమమైన సౌకర్యాలు అందించే ప్రణాళికలను అమలు చేయడంపై దృష్టి పెట్టారు. ఈ చర్యలు జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా అమలు చేయబడతాయి.

### జితేష్ పాటిల్ ఆధ్వర్యంలో పనుల పరిశీలన

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం, పాల్వంచలోని ఆశ్రమ వసతి గృహం పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన పాఠశాలల్లో విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల మరమ్మత్తులు మరియు విద్యార్థుల సౌకర్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన్ని వెంట తీసుకెళ్లిన అధికారులు, నిబంధనలను పాటించి అన్ని పనులను క్రమంగా చేపట్టే ప్రణాళిక రూపొందించారు.

### మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులపట్ల దృష్టి

ఆశ్రమ వసతి గృహంలో 11 మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనులు రేపటి వరకు పూర్తి చేయాలని, తద్వారా విద్యార్థులు సౌకర్యంగా ఉండేలా చేయాలని ఆయన సూచించారు. మిగతా మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులు కూడా త్వరగా చేపట్టాలని ఆయన అధికారులను సూచించారు.

# మానవత్వం చాటిన ఎస్సై రామారావు

## ఎస్సై రామారావు చొరవతో పేద మహిళకు కృత్రిమ కాలు

**కారేపల్లి, మహా:** ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు చొరవతో రోడ్డు ప్రమాదంలో కాలుపోయిన మహిళ మంచానికే పరిమితమైన మహిళకు సోమవారం విజయవాడలో కృతిమ కాలు అమర్చారు. కారేపల్లి మండలం గాంధీనగర్ కు ఎజ్జు సునిత 2022 ఆగస్టు మాసంలో ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదం కాలు నుజ్జునుజ్జు కాలు తీసేయాల్సి వచ్చింది. రెక్కాడితేకాని డొక్కాడని ఆ పేద కుటుంబం దుర్భర పరిస్థితి ఎదుర్కొంటుంది. కూలికి వెళ్ళాల్సిన భర్త రవీందర్ భార్య అవసరాలు తీర్చటానికి ఇంటికే పరిమితం కావల్సి వచ్చి ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. కనీసం సునిత తన దైనందిన అవసరాలు కోసం కృతికాలు అమర్చితే కుటుంబానికి అసరా ఉంటుందని బాధితురాలు సునిత భీనగాధను తుడుందెబ్బ నాయకులు సోది కోటేశ్వరరావు కారేపల్లి టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు



దృష్టికి తీసుకవచ్చారు. నాణ్యమైన ప్రాస్తేటిక్ లింబ్(కృత్రిమకాలు) కు రూ.లక్ష ఖర్చు అవుతుండటంతో ఎస్సై రామారావు స్వచ్ఛంద సేవకుల్కైన విజయవాడకు చెందిన శ్రీనివాసరావు కు విషయం తెలిపారు. శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో ఇవాల్యూషన్ ప్రాస్తెటిక్ లింబ్స్ సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు ఆధ్వర్యంలో సునితకు విదేశాల నుంచి తీసుకవచ్చిన ప్రాస్తెటిక్ లింబ్‌ను సోమవారం అమర్చారు. దీంతో సునిత నడుస్తూ సాధారణ పనులు చేసుకుంటుంది. కఆత్రిమ కాలు అమర్చటానికి చొరవ చూప మానవత్వం చాటిన ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, దాత శ్రీనివాసరావు లకు బాధిత మహిళ ఎజ్జు సునీత కుటుంభం కృతజ్ఞతలు తెలిపింది.

## బహిరంగ సభ జయప్రదానికి ఎన్డీ ప్రచారం

**కారేపల్లి, మహా:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ ఈనెల 20న హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభ జయప్రదం చేయాలని సోమవారం కారేపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఎన్డీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ పేరుపల్లి ప్రాంతంలో మిర్చి తోటల వద్దకు వెళ్ళి కూలీలతో ప్రభుత్వ పథకాల అమలు పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు. బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజలను మభ్యపుచ్చటానికి ఎన్నికల హామీలు ఇవ్వటం తర్వాత మాటమార్చటం అలవాటుగా మారిందని విమర్శించారు. హామీల అమలుకు ప్రజలు పట్టుపట్టు పోరాటాలు చేయాలని కోరారు. 20వ తేదిన హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, అలెం చంద్రయ్య వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంకు దరఖాస్తు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 , మహా:** అర్హులైన ప్రతి విద్యార్థి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ ఇంటర్న్ షిప్ ద్వారా విద్యార్థులకు నెలవారీ 5000 రూపాయలు మరియు ఒకసారి 6000 రూపాయలు ఇవ్వబడతాయి. కలెక్టర్ ఈ పథకం ద్వారా విద్యార్థులు ఉద్యోగ శిక్షణ, వాస్తవ ప్రపంచ అనుభవం, మరియు వ్యాపార నెట్వర్క్ కల్పనతో అవకాశాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. వారు ఈ పథకాన్ని ఉచితంగా ఆవిష్కరించినట్లు వివరించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఈ ఇంటర్న్ షిప్ పథకంలో 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో వ్యాపార శిక్షణ పొందగలుగుతారు. ఆయన ఈ పథకాన్ని తీసుకోవాలని యువతకు ప్రోత్సహించారు, దీనివల్ల వారి సామర్థ్యాలను మెరుగుపరచుకోవచ్చు.



**దరఖాస్తు ప్రక్రియ: వీడియో లింకులు మరియు సహాయం**

ఈ ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసేందుకు ఆసక్తి గల విద్యార్థులు https://pminternship.mca.gov.in వెబ్ సైట్ ద్వారా తమ ఆసక్తులకు అనుగుణంగా ఐదు ఇంటర్న్ షిప్స్ ను ఎంచుకోవాలి. దరఖాస్తు ప్రక్రియను పూర్తిగా అర్థం చేసుకునేందుకు, వీడియో రూపంలో దరఖాస్తు ప్రక్రియను వివరించారు. ఈ వీడియోలు ఈ క్రింది లింకులలో చూడవచ్చు. దరఖాస్తుకు సంబంధించి సహాయం అవసరమైతే, విద్యార్థులు టోల్ ఫ్రీ నెంబర్ 1800116090 లేదా వెబ్ సైట్ https://pminternship.mca.gov. in ను సంప్రదించవచ్చు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత వినియోగించుకుంటే, వారు తమ నైపుణ్యాలను పెంచుకోవడం మరియు భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారు.

## తెలంగాణా ఆత్మ గౌరవం కేసీఆర్

**ఖమ్మం సిటీ,ఫిబ్రవరి 17, మహా:** మలిదశ తెలంగాణా ఉద్యమ నేత, రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా స్థానిక యస్.ఐ.ఐ.టి. కళాశాల విద్యార్థుల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నిలిపి అసాధ్యమనుకున్న రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసిన కే.సి.ఆర్. మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కృష్ణ కోరారు. తన ప్రాణాలను సైతం లెక్కించక సాధించిన తెలంగాణా రాష్ట్రం దేశ రాజకీయాలలో పెను మార్పులు తీసుకువచ్చిందని వారు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రదీప్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం చరిత్రలో మరో నకిలీ స్కాం

- ఖమ్మం జిల్లాలో 100 కోట్ల భారీ స్కాం
- రియల్ ఎస్టేట్ పేరుతో దొంగల ప్లాన్
- మేటప్లస్ ప్యాకేజీలు, ట్రిప్‌ల పేరుతో పల్లె ప్రజలనే మోసం!
- డబ్బులు అడిగితే రౌడీ లు పబ్లిక్ లో రహస్య బెదిరింపులు!
- లబోదిబో మంటున్న బాధితులు... సైబర్ పోలీసులకు ఫిర్యాదు

**ఖమ్మం %-% మహా:** ఖమ్మం జిల్లాలో మరో సంచలనం! రియల్ ఎస్టేట్ పేరు మీద మోసం చేస్తున్న మేటప్లస్ సంస్థకు చెందిన ఇద్దరు వ్యక్తులు, జనం వంచించి, వాటి ద్వారా సుమారు 100 కోట్ల రూపాయలను మోసం చేశారు. "మీ పెట్టుబడులు డబుల్ అవుతాయి, గోవా, దుబాయ్ ట్రిప్‌లు ఉచితంగా!" అనే మాటలతో ప్రజలను ఆకర్షించిన ఈ మోసగాళ్లు చివరకు, వాటిని కేవలం నకిలీ ఆఫర్లతో మోసం చేసారు. రౌడీల బెదిరింపులు, మోసం దారితీసే హననాలు వీటికి జతగా సాగినవి. ఈ సంఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.



## పెట్టుబడుల ఆశ: బాధితుల నిరాశ

"మేటప్లస్" పేరిట ఖమ్మంలో ప్రారంభించిన ఈ కార్యాలయాలు, ప్రారంభంలో మితివృత్తిగా పరిగణించబడిన పెట్టుబడులకు ఆశలను తీసుకొచ్చాయి. ప్రారంభంలో మంచి ప్రచారం మరియు ఆకర్షణీయమైన ఆఫర్లు, 1% ప్రాఫిట్ ఆఫర్‌తో యువతను ఆకర్షించాయి. కానీ, వారు ఎటువంటి మార్పు లేకుండా తమ డబ్బును మాయ చేసి, హామీలు ఎటువంటి స్థాయిలో నిలబెట్టలేదు.

## ట్రిప్పుల పేరుతో మరిన్ని మోసాలు

మోసగాళ్లు వారి ప్రలోభానికి పడి, ట్రిప్పుల ద్వారా మరింతగా పెట్టుబడులు సాధించాలని సూచించారు. మొదట, గోవా ట్రిప్ ప్యాకేజీతో 3 లక్షలు వసూలు చేశారు, ఆ తర్వాత దుబాయ్ ట్రిప్ ప్యాకేజీతో 5 లక్షలు తీసుకున్నారు. కానీ, ఈ ఆఫర్లు కూడా కేవలం మోసాలే కావడం నిరూపించబడింది, వాటి ఎటువంటి ప్రయోజనాలు లేదా ప్రయాణాలు ఉండలేదు.

## "మేటప్లస్" స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ

"మేటప్లస్" అనే నకిలీ రియల్ ఎస్టేట్ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన ఈ మోసం, తరువాత మరెన్నో ప్రాంతాలలో కూడా పాకింది. ఈ స్కామ్ లో నకిలీ ఆఫర్లు, పెట్టుబడుల వాగ్దానాలు, ట్రిప్పులు వంటి పథకాలతో ప్రజలను బంధించి, పెద్ద మొత్తంలో డబ్బులు పీకేందుకు ప్రయత్నించారు. ఈ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో జనం మోసపోయారు. హైదరాబాద్ -ఖమ్మం తరువాత, ఈ స్కామ్ హైదరాబాద్ నగరంలో కూడా విస్తరించింది. రియల్ ఎస్టేట్ పేరిట పెట్టుబడులకు ప్రలోభపెట్టి, నగర ప్రజల నుంచి భారీగా డబ్బులు తీసుకున్నారు. నకిలీ ట్రిప్పులు కూడా హైదరాబాద్ ప్రజలను ఆకర్షించాయి. మహబూబ్ నగర్ , కరీంనగర్ , మిరియలగూడ, కొత్తగూడెం, పాల్వంచ లతోపాటు కర్ణాటకలోని బెంగళూరు నగరంలో కూడా ఈ స్కామ్ విస్తరించి, ప్రజలు మోసపోయారు. నకిలీ వ్యాపారాలు, పెట్టుబడుల వాగ్దానాలు, ట్రిప్పుల ఆఫర్లతో డబ్బులు మోసపోయారు. మరెన్నో ప్రాంతాలలో పాకి, పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టాన్ని కలిగించింది.

## మేటప్లస్" స్కామ్‌లో మోసం చేసినవారు

ఈ భారీ స్కామ్‌లో మోసం చేసినవారు ఖమ్మం నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు. వారు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రారంభించిన వ్యాపారంతో ప్రజలను మోసం చేశారు. మొదట్లో వారు పెట్టుబడులకు భారీ ప్రయోజనాలు, "20 రోజుల్లో డబుల్" అనే ప్రలోభాలతో బాధితులను ఆకర్షించారు. వారి ఆఫీసులు, నకిలీ ట్రిప్పులు, అలాగే ఫలానా రకాల పెట్టుబడుల వాగ్దానాలు చేస్తూ ప్రజలను భ్రమలోకి నెట్టారు.

## రౌడీల బెదిరింపులు: బాధితులకు భయం

మోసానికి గురైన బాధితులు తమ డబ్బు తిరిగి పొందడానికి ప్రయత్నించినప్పుడు, మోసగాళ్లు వారిని బెదిరించేందుకు రౌడీలను ఉపయోగించారు. వారి ఆస్తులను తీసుకోవడంపై మాట్లాడితే, రౌడీలు వాళ్లను బెదిరించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, మోసగాళ్ల పట్ల మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.

## సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు: న్యాయ పోరాటం

ఈ మోసం తర్వాత, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. సైబర్ క్రైమ్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి, వారి వ్యవహారాలను విచారిస్తున్నారు. బాధితులు తమ డబ్బును తిరిగి పొందడానికి పోరాటం చేస్తున్నారు. న్యాయం కోసం వారు తప్పకుండా చివరి వరకు పోరాడుతామని ఆశిస్తున్నారు.

## బీసంఘటనపై న్యాయ పోరాటం: బాధితుల పట్టుదల

ప్రస్తుతం, బాధితులు తమ డబ్బు తిరిగి పొందడానికి తీవ్రంగా పోరాడుతున్నారు. మోసపోయిన వారి తీరును సమగ్రంగా పరిశీలించి, వారి హక్కులను సాధించేందుకు వారు పోరాడిపోతున్నారు. వారికి రక్షణ కల్పించి, న్యాయం చేసేందుకు ప్రభుత్వం, పోలీసులు తమ వంతు సహాయాన్ని అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం

**లాస్యకు కార్పొరేట్ హాస్పిటల్‌లో ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలి: తంబళ్ల రవి**





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 17, మహా:** అశ్వారావుపేట మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ బాలిక తీవ్ర గాయాల పాలైంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, ఎనిమిదో తరగతి చదువుతున్న కేత లాస్య ఆదివారం సాయంత్రం ఇంటిపై బట్టలు ఆరవేస్తుండగా, కరెంట్ లైన్‌ను తాకి షాక్ తగిలింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు షేక్ జాన్ బి లాస్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా తంబళ్ల రవి మాట్లాడుతూ, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగింది. కరెంట్ లైన్లు ఇళ్లకు చాలా దగ్గరగా ఉండటంపై గ్రామస్తులు అనేకసార్లు అధికారులకు తెలియజేసినా, వారు స్పందించలేదు. దీనివల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. లాస్యకు కార్పొరేట్ హాస్పిటల్‌లో ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలి. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి, అని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక ఇళ్ల పైన కరెంట్ లైన్లు ప్రమాదకరంగా ఉండటం గమనార్హం. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి లైన్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తుర్కగూడెంలో తాగునీటి కష్టాలు తీర్చిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఫిబ్రవరి17, మహా:** తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న తురకగూడెం గ్రామ ప్రజల నీటి కష్టాలు మంత్రి పొంగులేటి చొరవతో తీరాయి. మండలానికి కూతవేటు దూరంలో ఉన్న తురకగూడెం గ్రామంలో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు కన్నెబోయిన నరేష్ నేతృత్వంలో గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు మోటార్లు అవసరమని గమనించిన అధికారులు స్థానిక నాయకులు సహకారంతో మోటార్లు అప్పటికే ఉన్న బోరు పాయింట్లలో మోటార్లు అమర్చి తాగునీరు అందించారు. సకాలంలో స్పందించి గ్రామస్తుల తాగునీటి సమస్య పరిష్కారాన్ని చూపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతిభా విద్యార్థులకు దాతల చేయూత అభినందనీయం

**మధిర ఫిబ్రవరి 17 మహా:** ప్రతిభ ఉండి పేదరికంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు దాతలు చేయూతని అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ లోని గాంధీ మెడికల్ కళాశాల నందు ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుచున్న కనపర్తి మనోజ్ కుమార్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గమనించిన శ్రీకృష్ణ సూర్య ట్రస్ట్ అధ్యక్షులు, మాటూరు పిడి బొగ్గుల శ్రీనివాస రెడ్డి రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి తేళ్ళ సత్యనారాయణ, లక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో ప్రతి సంవత్సరం ఐదువేల రూపాయలు అందించే క్రమంలో సోమవారం మధిర టీవీఎం ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రతిభా విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలు సత్యనారాయణ, లక్ష్మి దంపతులకు, వారిని ప్రోత్సహిస్తున్న బొగ్గుల శ్రీనివాస రెడ్డికి మండల విద్యాశాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా చిన్నారి మనోజ్ కుమార్ చక్కగా చదివి ఎం బి బి ఎస్ పూర్తి చేసి మంచి డాక్టర్ గా పేరు తెచ్చుకొని నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యరమల కోటారెడ్డి, సంక్రాంతి శ్రీనివాసరావు, డేవిడ్ రాజు, సతీష్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తక్షణ పునరుద్ధరణకు స్పెషల్ టీం

**మధిర ఫిబ్రవరి 17 మహా:** మధిర టౌన్ సెక్షన్ పరిధిలో ఏర్పడే విద్యుత్ అంతరాయాలను సరిచేసి సత్వరం విద్యుత్తు పునరుద్ధరించే విధంగా ఉండేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక వాహన సౌకర్యంతో కూడిన ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక టీం ఏర్పాటు జరిగిందని నగర సబ్ డివిజన్ ఏడి అనురాధ తెలిపారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి మధిరలో నిరంతరం పనిచేసే ఈ స్పెషల్ టీంకి విద్యుత్ శాఖ పరమైన వస్తు సామాగ్రి మధిర పట్టణ ఏఈ ఎస్. అనిల్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. రాబోయే వేసవి కాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన గాని లేదా ఏ ఇతర ఈ కారణాల వలన గాని విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తినప్పుడు ఈ స్పెషల్ టీం అందుకు సంబంధించిన లోపాలను సరిచేసి తక్షణ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే విధంగా పనిచేయనున్నారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

